విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 13 జూలై 2025 8 పేజీలు

వర్షం కోసం రైతన్న ఎదురుచూపు...

- ఖరీఫ్ పైర్లు వాడుముఖం
- వర్షాధారంపై ఆధారపడి 4,500
- ఎకరాల విస్తీర్ణంలో పత్తి సాగు
- 45 రోజులుగా కురవని వాన
- వేసవిని తలపిస్తున్న ఉష్ణోగ్రతలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం వ్యవసాయ సబ్ డివిజన్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 30 రోజులు గడుస్తున్నా నేటికీ కనీస వర్షపాతం నమోదు కాలేదు. దీంతో ఖరీఫ్లో మెట్ట పైర్లు సాగుచేసుకునే రైతులకు దిక్కుతోచని పరిస్థితులు ఏర్పడ్డాయి. మరో వైపు ఎండలు విపరీతంగా ఉండటంతోపాటు ఉష్ణోగ్రతలు కూడా అధికంగా ఉంటున్నాయి. యర్రగొండ పాలెం మండలంలో 4,500 ఎకరాల విస్తీర్ణంలో పత్తి, 100 ఎకరాల విస్తీర్ణంలో పత్తి, మొక్కజొన్న పైర్లు, 20 ఎకరాల విస్తీర్ణంలో అరటి మొక్కలు నాటారు. వర్షాలు సమృద్ధిగా కురవక పోవడంతో బోర్లలో వచ్చేనీరు అడుగంటి పోయింది. వేసవిలో సాగుచేసిన పత్తి పైరు ఆశాజనకంగా ఉన్నప్పటికీ నీటి తడులు లేక పూత పిందె ఏర్పడే అవకాశం లేదనిరైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం కురిస్తేనే మెట్టపంటలు అయిన కంది, ఆముదాలు, జొన్న, పెసర. సొద్ద పైర్లు సాగు చేసే అవకాశం ఉంది. 2025 జూన్ నెల 1 వతేదీ నుంచి జూలై 11 వతేదీ వరకు యర్రగొండపాలెం మండలంలో సాధారణ వర్ష పాతం 108.7 మీ.మీ కాగా 75.7 మీ మీ వర్షపాతం నమోదుకాగా 30.4 మీమీ తక్కువ వర్షపాతం నమోదు అయ్యింది. పుల్లలచెరువు మండలంలో సాధారణ వర్షపాతం 106 మీ మీ కాగా, జూన్, జూలై నెలలో 74.8 మీ.మీ వర్ష పాతం నమోదు అయ్యింది, సాధారణం కంటే 29.4 మీ.మీ వర్షపాతం తక్కువగా న మోదు అయ్యింది. త్రిపురాంతకం మండలంలో సాధారణ వర్షపాతం 107 మీ మీ కాగా జూన్, జూలై నెలలో 51.8 వర్షపాతం నమోదు అయ్యింది, సాధారణ కంటే 51.6 మీ మీ వర్ష పాతం నమో దు అయ్యింది. దోర్నాల మండలంలో సాధారణ వర్షపాతం 91.8 మీమీ కాగా 81.6 మీ.మీ వర్షపాతం నమోదు కాగా, 11.1 వర్ష పాతం తగ్గింది. పెద్దారవీడు మండలంలో సాధారణ వర్షపాతం 89.8 మీ మీ కాగా 75.1 వర్షపాతం కురిసింది, సాధారణ వర్ష పాతం కంటే 16.04 మీ మీ తక్కువ వర్షపాతం కురిసింది. ఐదు మండలాల్లో 2025 జూన్ నెల 1 వతేదీ నుంచి జూలై 11 వతేదీ వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కావడంతో యర్రగొండ పాలెం సబ్ డివిజన్లో సాగునీరు, తాగు నీటి సమస్య తలెత్తి, ఖరీఫ్ సీజన్లో పంటల సాగు ప్రశ్నార్ధకమే అన్నట్లుగా వాతావరణ పరిస్థి నెలకొన్నాయి. ప్రస్తుతం ఎండలు కాస్తుండటంతో గరిష్ఠ ఉష్ణోగ్రత 33 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 27 డిగ్రీలు నమోదు అవుతోంది. వర్షా లు కురవకపోతే ఖరీఫ్ సాగు ప్రశ్నార్ధంగా మారే పరిస్థితులు కనబడు తున్నాయి. రైతులు నిరాశ చెందుతున్నారు.

విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంగిస్తున్న

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కనిగిరి : ఆలిండియా స్టూడెంట్ ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం కనిగిరి పట్టణంలోని పలు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెలవు దినమైనప్పటికీ విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ కొన్ని ప్రైవేట్ కళాశాలలు యధావిధిగా తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఏఐఎస్ఎఫ్ కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ షేక్ తాహిద్ అన్నారు. సెలవు రోజుల్లో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నప్పటికీ కనీసం విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యాయని అన్నారు. అనేకసార్లు ప్రైవేట్ పాఠశాలలపై ఫిర్యాదులు చేసినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో అందులో ఉన్న ఆంతర్యం ఏమిటో అంతుచిక్కటం లేదన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులకు మధ్యలో ఏమైనా లోపాయి కారు ఒప్పందం ఉందా అని వారు అన్నారు. భవిష్యత్తులో సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. శనివారం పట్టణంలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలను మూసి వేయించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సయ్యద్ ఇఫ్రాజ్, పట్టణ కో కన్వీనర్ యం.గణేష్, నాయకులు సమద్, ఆఫ్రిద్, జావీద్, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు నిరుత్సాహ పడోద్దు...అండగా ప్రభుత్వం

కలెక్టర్ జె.వెంకట మురళి,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - బాపట్ల : రైతులు ఎలాంటి నిరాశకు లోనవవద్దని ప్రభుత్వం రైతు పక్షంలో నిలిచి ప్రతి రైతు పండించిన పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కలెక్టర్ జె. వెంకటమురళి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులతో శనివారం నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు అపోహలకు లోనవకూడదని,సరైన సమాచారం కోసం మండల,జిల్లా స్థాయి అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో ఆరు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండగా జూలై 14న మరో మూడు కేంద్రాలు చినగంజాం, మార్టూరు, అడుసువల్లిలో జూలై 16న సంతమాగులూ రు,తమ్మవరంలో మొత్తం ఐదు నూతన కొనుగోలు కేంద్రాలను

మిగతా 2 లో ...

బౌద్ధ ధర్మంలో శీలం,జ్ఞానమే ప్రధానం

బౌద్ధ పాదయాత్రలో వక్తలు

మిగతా 3 లో ...

బాబోయ్ దొంగల బీభోత్సవం

8లో

సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ పిలుపు

విశాలాంధ్ర - బాపట్ల : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ బాపట్ల నియోజకవర్గ ఆరవ మహాసభ ఎర్ర టవళ్ళ ముఠా యూనియన్ ఆఫీసులో బక్కా వెంకట రామకృష్ణారెడ్డి,వేటగిరి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది.ముందుగా సీపీఐ జెండాను సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు ఆవిష్కరించారు.అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్,సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడరు.మహాసభ జేబి శ్రీధర్‌కి,దొడ్డ నారాయణకి పెహల్గాంలో ప్రాణాలర్పించిన సైనికులకు,కగాత్ పేరుతోటి కేంద్ర ప్రభుత్వం విధ్వంసం సృష్టించిన నక్సలైట్లు అడవి బిడ్డలకు,తదితర విపత్కర పరిస్థితుల్లో మరణించిన వారందరికీ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా ఉన్నదని పార్టీ పుట్టి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందో సంవత్సరం కొనసాగుతున్న సందర్భంగా గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు జరుగుతున్నటువంటి మహాసభలకి ప్రత్యేక

మిగతా 2 లో ...

రైతులు నిరుత్సాహ పడోద్దు...అండగా ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ప్రారంభించనున్నట్లు తెలిపారు. వచ్చే వారంలోనే మరో ఏడు కేంద్రాలను ప్రారంభించుటకు అధికారులు సన్నహాలు సిద్ధం చేస్తున్నారన్నారు. మొత్తం 12 కేంద్రాలు అందుబాటులోకి వస్తే రోజుకు సగటున 600 టన్నుల పొగాకు కొనుగోలు లక్ష్యంగా అధికారులు పొగాకును కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు షెడ్యూల్ వివరాలు నెల ముందుగానే ఫోన్ మెసేజ్ ద్వారా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో స్టాక్ నిల్వ సమస్యలు తలెత్తకుండా తగిన గిడ్డంగుల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో 24 గంటల భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు రెవిన్యూ పోలీస్ పర్యవేక్షణ తప్పనిసరి అని తెలిపారు. జూలై 16న ప్రైవేట్ బయర్లతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకు స్టాక్‌కు ఆడిట్ విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతుల వద్ద నుండి ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసి ప్రభుత్వానికి విక్రయిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని, అలాంటి చర్యలకు పాల్పడే అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటమురళి హెచ్చరించారు. పండుగుళ్ల ఆకు కొనుగోలుపై అధికారులు త్వరలోనే ప్రత్యేక నిర్ణయం తీసుకోన్నట్లు తెలిపారు. రైతులకు న్యాయమైన ధరల కోసం కేజీకి రూ.30 నుంచి రూ. 40 వరకు నిర్ణయించే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డియం కరుణ శ్రీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, మార్కటింగ్ శాఖ ఏడి రమేష్, ఆర్డివోలు గ్లోరియ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేర నియంత్రణ లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్

విశాలాంధ్ర-ఒంగోలు : శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేర నియంత్రణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్ళు, ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో 'విజిబుల్ పోలీసింగ్' నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించడమే కాకుండా, మోటార్ వాహనాల చట్టం ప్రకారం నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే హెల్మెట్/సీటు బెల్టు ధరించకపోవడం, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై ఎం.వి చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారు. పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా, పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ కొనసాగిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. చట్ట వ్యతిరేక / అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణా జరగకుండా నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

ఉన్నదని, భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో పాల్గొన్న ఏకైక విప్లోకర రాజకీయ పార్టీ సిపిఐ అని, బ్యాంకుల జాతీయ కరణ సీలింగ్ యాక్ట్ దున్నేవాడికే భూమి కావాలని 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించాలని తదితర సమస్యల న్నిటిమీద ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి విజయం సాధించిన పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 10 లక్షల ఎకరాలు పంచిన ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని అనేక మంది నాయకులకు, కార్యకర్తలు బలిదానం చేసినటువంటి ప్రాణాలను తృణప్రాయం అర్పించినటువంటి గొప్ప చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, కేంద్రంలో రాష్ట్రంలో అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలుపై మరో స్వతంత్ర సంగ్రామం చేయవలసిన ఆవశ్యకత ఉన్నదన్నారు. భారతదేశానికి కమ్యూనిస్టుల అవసరం ఎక్కువగా ఉందని, ప్రభుత్వ సంస్థల ఉన్నట్లే అప్పనంగా ధార దత్తం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిలదీయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని సిపిఐ పార్టీ చేసే ఉద్యమాలకు బాపట్ల నియోజకవర్గం ప్రాంతం ఎన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ కోసం సూర్యలంక పర్యాటక కేంద్రం కోసం మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై

మంచినీళ్లు బాపట్ల పట్టణానికి ప్రతి ఇంటికి అందే వరకు పోరాటం రూపకల్పన చేసుకోవాలని పిలుపునిచ్చారు.

- ఈనెల 23వ తేదీన అద్దంకి పట్టణంలో జరిగే బాపట్ల జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఆగస్టు 23వ తేదీన ఒంగోలు పట్టణంలోజరిగే రాష్ట్ర మహాసభలు ప్రదర్శనలు భారీ బహిరంగ సభలను బాపట్ల ప్రాంతంలోనే పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ నెంబరు ముత్తిరెడ్డి శ్రీనివాస్, బాపట్ల రూరల్ మండల కార్యదర్శి పోట్లూరి అంకమ్మరావు, కర్లపాలెం మండల కార్యదర్శి శవనం హరిబాబు రెడ్డి, బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, అట్లా పోల్ రెడ్డి, బొజ్జ ముత్యాలు, సింహాద్రి శివయ్య, మేకల బిజిలిబాబు, అట్లా శ్రీనివాసరెడ్డి, ఫణీంద్ర, సుబ్బారెడ్డి, నరసింహ, కంచర్ల ఏసురత్నం, అంజి, పూర్ణ, జాన్సన్ పాల్గొన్నారు.

పాలేగార్ల వారసత్వ హక్కులు గుర్తించాలి

పాలేగార్ల పెన్షన్ పునరుద్ధరణకు డిమాండ్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పూర్వం బ్రిటిష్ కాలంలో పాలేగార్లకు అందిన వారసత్వ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని, వారసులకు నిలిపివేసిన పెన్షన్ పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ పాలేగార్ల వారసుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎనుగొండ కేశవులు నాయుడు అన్నారు. గుంతపల్లె మండలం ఎర్రమనాయుని పాలెంలో శనివారం నిర్వహించిన పాలేగార్ల వారసుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన మాట్లాడుతూ కాకతీయుల కాలంలో పాలేగార్ల వ్యవస్థను పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటుచేసారని, వారు చెరువులు తవ్వించడం, ఆలయాల నిర్మాణం, అడవులు నరికించి వ్యవసాయం అభివృద్ధి చేయడం వంటి ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈస్ట్ ఇండియా కంపెనీ కాలంలో కలెక్టర్ థామస్ మన్రో పాలేగార్ల గ్రామాలను స్వాధీనం చేసుకుని వారసులకు పెన్షన్ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. అయితే, ఈ రోజు చాలామంది పాలేగార్ల వారసుల పెన్షన్ నిలిపివేశారని, వాటిని పునరుద్ధరించేందుకు ఉన్న నిబంధనలను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. పాలేగార్ల చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, వారసత్వ కట్టడాలు అయిన కోటలు, బురుజులను పరిరక్షించాలని, పాలేగార్లు నిర్మించిన చెరువులకు వారి పేర్లు పెట్టాలని ఆయన సూచించారు. తమ హక్కుల సాధన కోసం కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లుతామని తెలిపారు. ఈ సందర్భంగా చరిత్ర పరిశోధకుడు తవ్వా ఓబుల రెడ్డి మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయాలని, బ్రిటిష్ కాలపు పాలేగార్ల రికార్డులను పరిశీలించాలని సూచించారు. ఆయన కూర్చిన ఫోటోలతో ఎర్రమనాయుని పాలెం, మారినేని పాలెం చరిత్రకు సంబంధించిన ముఖచిత్రాలను ఆవిష్కరించారు. పాలేగార్ల సంఘం ప్రధాన కార్యదర్శి కోర్లకుంట జానకీరఘు మాట్లాడుతూ తమ హక్కుల సాధన కోసం కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జి. చంద్రప్పనాయుడు, పార్థసారథి నాయుడు, బి. రామచంద్రప్పనాయుడు, సి. ప్రతాప్ నాయుడు, రాజగోపాలనాయుడు, మాజీ సర్పంచ్ వెంకట రమణ, కొడవలి రెడ్డెప్ప పాల్గొన్నారు.

నీరజ్‌కు నివాళులు

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని అరుంధతి నగర్‌కు చెందిన టిడిపి నాయకుడు ఎంఆర్పిఎస్ నాయకుడు గర్నిపూడి సుబ్బారావు రెండవ కుమారుడైన నీరజ్ గత నెల నాలుగో తేదీన హార్ట్ ట్యాకుతో మరణించాడు. శనివారం సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభకు టంగుటూరు మండల నాయకులు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు స్వర్గీయ నీరజ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జయంతి బాబు మాట్లాడుతూ చిన్న వయసులోనే చనిపోవటం బాధాకరమని అన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు స్నేహితులు బంధువులు పాల్గొన్నారు.

పామూరులో సుపరిపాలన తొలి అడుగు

విశాలాంధ్ర-పామూరు : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూన్నదని పట్టణ మాజీ సర్పంచులు డివి మనోహర్, కావిటి సుబ్బయ్య, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస్ బాషాలు అన్నారు. శనివారం సాయంత్రం 276 బూత్ పరిధిలో ఇంటింటి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు.

బాబు ష్యూరిటీ-అబద్ధాలు గ్యారంటీ

విశాలాంధ్ర-పామూరు : బాబు షూరిటీ అబద్ధాల గ్యారెంటీతో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని, ప్రశ్నించే వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీస్ కేసులు, దాడులను ఎదుర్కొని ప్రజలకు అండగా వైసీపీ జెండా ఉంటుందని కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అధ్యక్షతన మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు పేరుతో కల్లబొల్లి మాటలతో గ్రామాల్లోకి వస్తున్న కూటమి నాయకులను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై నిలదీయండి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి షేక్ చాంద్ బాషా (బుజ్జి), షేక్ గయాజ్, చెనికల శ్రీనివాసులు, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, యం ఏ టి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం పోలీసు స్టేషన్ తనిఖీ

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండల కేంద్రమైన సిఎస్పురం పోలీస్ స్టేషన్ ను పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని కేసుల రికార్డులను రిజిస్టర్లను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణపై ఆరా తీశారు. తనిఖీ అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటూ కేసులను త్వరితగతిన పరిష్క రించాలన్నారు. అందించాలని, స్టేషన్ వద్దకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని ఫ్రెండ్లీగా సమస్యలు పరిష్క రించేలా చూడాలని, ప్రత్యేకంగా రాత్రిపూట దొంగ తనాలు జరగకుండా ఉండేందుకు గస్తీ తిరగాలని ఆదేశించారు క్రమం తప్పకుండా రాత్రిపూట పెట్రో లింగ్ నిర్వహించి ప్రజల్లో భద్రతాభావాన్ని కల్పించాలని సూచించారు. స్థానిక ఎస్సై ఎం వెంకటేశ్వర్లు నాయక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సాయి కుమార్‌కు స్వామి వివేకానంద ఆదర్శ రత్న సమ్మాన్ అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ న్యూజనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్‌కు స్వామి వివేకానంద ఆదర్శ రత్న సమ్మాన్ అవార్డు దక్కింది. గురు పౌర్ణమి సందర్భంగా ఈ పురస్కారని ఆయన అందుకున్నారు. విజయవాడ భవన్నారాయణవీధిలో 16ఏళ్లుగా న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సేవా సంస్థను కొనసాగిస్తున్నారు. ముగ్గురు మిత్రులతో కలిసి రోజుకు రూపాయి చొప్పున నెలకు 30 రూపాయాలు కాకుండా, తనకు హోంగార్డ్ ఉద్యోగం చేస్తూ వచ్చిన జీతంలో తీసి డబ్బులుతో సంస్థను మొదలు పెట్టారు. ఉచిత విద్యతో పాటు అన్ని రకాల వ్యాధులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించారు. ఈ సేవా కార్యక్రమాలకు గుర్తుగా స్వామి వివేకానంద ఆదర్శ రత్న సమ్మాన్ అవార్డు దక్కింది.

నాటుసారా నిర్మూలన కోసం ర్యాలీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : డిపిఈవో ఒంగోలు వారి యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శనివారం మండలంలోని బొమ్మలాపురం, చింతల , బోడే నాయక్ తండా , తుమ్మల బయలు చిన్నారుట్ల, గూడాలలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వ హించగా ఎటువంటి కేసులు దొరకలేదని మార్కా పురం ఎక్సైజ్ ఇనిస్పెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు. మార్కాపురం, ఈఎస్‌టిఐఎఫ్, మార్కాపురం, ఎన్ ఫోర్స్‌మెంట్ బొమ్మలాపురం,బోడేనాయక్ తాండ, చింతల, తుమ్మలబైలు, చిన్నారుట్ల గ్రామాల్లో దాడులు నిర్వ హించారు. తదుపరి ఆయా గ్రామాల్లో పాత ముద్దా యిల ఇల్లు తనిఖీ చేశారు. నాటుసారా నిర్మూలన కోసం ర్యాలీ నిర్వహించారు. రు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామూరు : అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి ఆర్థిక సాయం అందించ డంతో పాటు పేద విద్యార్థులను ఆర్థిక సాయను మానవతా సంస్థ శనివారం అంద చేసింది. ఏల్చూరి సత్యనారాయణకు రూ.5000 లు,నల్లబోతుల లక్ష్మీ ప్రణవికి రూ.5000 లు, అలాగే పాలూరి రమ్యకు దాతల సహకారంతో రూ.19250 లు, మోట్రా పులపాడు గ్రామానికి చెంది అనారోగ్యంతో బాధప డుతున్న శ్రీరామ్ మధుసూదన్‌కు వైద్య చికిత్సకు రూ.5000లు సంస్థ తరపున అందించడం జరిగింది. చైర్మన్ కల్లూరి రామిరెడ్డి, అధ్యక్షులు మెడబలిమి మునలయ్య, ఎన్.బాబూరావు, తోట రమేష్, వి.వెంకటేశ్వరరెడ్డి, టి.వెంకటేశ్వరరావు, పి.తిరుపతిరెడ్డి, షేక్ నాయబ్ రసూల్, అంజయ్య, పి..మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని తిమ్మపాలెం గ్రామం నందు శనివారం నాడుసుపరిపాలన తొలి అడుగులో భాగంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆదేశాల మేరకు తిమ్మపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని 71 ,72వ బూత్ పరిధిలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మోరబోయిన మాల్యాద్రి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి చేయబోయే అభివృద్ధి గురించి వివరించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఆర్ తిరుపాలు, ఆదయ్య, జి మల్లికా ర్జునరావు, బి.మాలకొండరెడ్డి, ఎం. మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా తిమోతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా కొనకనమిట్ల మండలంలోని తువ్వపాడు గ్రామానికి చెందిన పందిటి తిమోతి నియమితుల లైనట్లు రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకి ఏఎంసి వైస్ చైర్మన్ పదవి దక్కేందుకు కృషి చేసిన మార్కా పురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి తిమోతి కృతజ్ఞతలు తెలిపారు. తిమోతికి వైస్ చైర్మన్ పదవి దక్కడం పట్ల మండల టీడిపి అధ్యక్షులు మూరబోయిన బాబురావు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసానిరామిరెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జవ్వాజి భాషా పతి నాయుడు, ఉపాధ్యక్షులు కొనంకి సల్మాన్, నాయకులు వరి కూ టి వెంకటరామిరెడ్డి కుందూరు కాశిరెడ్డి ఏ దు బాటి వెంకట లక్ష్మీనారాయణ చౌదరి, కస కనకం నరసింహారావు, తెలుగు యువత నాయకులు పెరికే సుఖ్ దేవ్ బూన్ మువ్వా కాటమరాజు, దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బాపతి కృష్ణారెడ్డి, కీలారు బొంతయ్య అంకాల రోశయ్య వేంపాటి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

గోకులంలో 'సుపరిపాలన తొలి అడుగు'

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రభుత్వం అందిస్తున్న పథకా లను ప్రజలకు చేరు వయ్యే విధంగా వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని కార్య కర్తలను తెలుగుదేశం మండ ల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంక టరెడ్డి కోరారు. శనివారం మండలంలోని గోకులం పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ప్రజలతో మమేకమై టీడీపీ అందివ్వనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని ప్రతి సంక్షేమ కార్యక్ర మాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. మంగమ్మ డీలర్ శివ బండి శ్రీను బండి ప్రసాద్ పాల్గొన్నారు.

జీ తెలుగులో 14 నుంచి సరికొత్త సీరియల్ జయం!

విశాలాంధ్ర-ఒంగోలు: తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎల్లప్పుడూ వినోదం పంచే ఛానల్ జీ తెలుగు. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్‌తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు సరికొత్త సీరియల్ 'జయం' తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేమ, మోసం, పట్టుదల, బాధ్యతల నడుమ సాగే సరికొత్త ప్రేమ కథతో రూపొందుతున్న సీరియల్ జయం. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటూ ఎలా ముందుకు సాగాలో తెలిపే స్ఫూర్తివంతమైన కథతో ఈ సీరియల్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆకట్టుకునే కథతో రానున్న జయం, జులై 14న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 8 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవుతుంది. జయం సీరియల్ కథ మాజీ బాక్సర్ రుద్రప్రతాప్(శ్రీరామ్ వెంకట్), పేదింటి అమ్మాయి గంగావతి(వర్షిణి) జీవితాల చుట్టూ తిరుగు తుంది. రుద్ర తన సోదరుడి మరణం, చెరగని గాయాలతో కూడిన గతంతో సతమతమవుతుండగా, పేదరికం, తల్లి అనారోగ్యం, తండ్రి బాధ్యతా రాహిత్యంతో గంగ జీవితం దినదిన గండంగా సాగుతుంది. వీరిద్దరూ ఎలా కలుస్తారు? వారి మధ్య ప్రేమ చిగురిస్తుందా? గతాన్ని అధిగమించి ముందుకు వెళ్లగలరా? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే జయం సీరియల్ చూడాల్సిందే. జయం ఒక ప్రత్యేకమైన కథ అని ప్రముఖ నటుడు శ్రీరామ్ వెంకట్ అన్నారు. జయం సీరియల్ జులై 14 నుంచి ప్రతి సోమవారం నుంచి శనివారం రాత్రి 8 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. ఈ సీరియల్ ప్రారంభంతో ఇతర ధారావాహికల ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయి. జులై 14 నుంచి, చామంతి రాత్రి 8.30 గంటలకు, జగద్ధాత్రి రాత్రి 9 గంటలకు ప్రసారమవుతాయి.

నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు-కర్నూల్ రోడ్‌లోని రావి అంజయ్య బజార్ నందు గుడ్ న్యూస్ మినిస్ట్రీ వారి అంధుల పాఠశాల నందు మానవత సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో దొడ్లా వెంకట సాయి శ్రీ జోష్ని జన్మదినం సందర్భంగా పాప తల్లిదండ్రులు అంకారావు సౌజన్య దంపతుల ఆర్థిక సహకారంతో అంధుల పాఠశాలకు బియ్యం కందిపప్పు నూనె తదితర వస్తువులతో కాస్మోటిక్స్ మరియు స్వీట్లు పండ్లు కాయలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు స్వర్ణ మోహన్ రావు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభ విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలం లోని ఇమ్మడి చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2024-25 విద్యా సంవత్సరానికి నలుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడంతో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి ఆయన సతీమణి ఆదిలక్ష్మి తో కలిసి ఒక్కొక్క విద్యార్థికి 10000 చొప్పున నలుగురికి 40 వేల రూపాయలు అందజేశారు. ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు మాజీ మంత్రి దంపతులకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపబత్తి నాగేశ్వరరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహాల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సీపీఐ మండల కార్యదర్శి ఎస్‌కే వై. పెద్ద మస్తాన్

విశాలాంధ్ర-సిఎస్ పురం : 2014 -19 సంవత్సరములో గత తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ గృహాల పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి ఎస్‌కెవై పెద్ద మస్తాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19 సంవత్సరంలో పేదల సొంతింటి కల నెరవేర్చుటకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ గృహ పథకం కింద మంజూరు చేశారని ఎలక్షన్లు రావడంతో లబ్ధిదారులకు బిల్లులు రాకపోగా తదుపరి 2019-24 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం పరిపాలనలో బిల్లులు చెల్లించలేదని, అప్పులు చేసి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు అసలు బిల్లులు వస్తాయో లేదో తెలియని అయోమయంలో ఎదురు చూస్తున్న తరుణంలో 2024 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు పెండింగ్‌లో ఉన్న ఎన్టీఆర్ ఇల్లు ప్రస్తుత పరిస్థితిపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులకు ఆదేశించగా కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పడంతో బిల్లులు వస్తాయని ఆశతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణాలు ప్రారంభించిన గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో సహాయ ఇంజనీర్లు సిబ్బంది గ్రామాల్లో సర్వేను పూర్తి చేసి, ప్రస్తుత పరిస్థితిని ప్రత్యేక యాప్‌లో నమోదు చేసి పూర్తిస్థాయిలో నివేదిక ప్రభుత్వానికి నివేదించినట్లు సంబంధిత అధికారులు తెలిపారని అప్పులు చేసి ఇల్లు నిర్మించిన లబ్ధిదారులకు అసలు బిల్లు వస్తాయో లేదో తెలియని అయోమయంలో ఎదురుచూస్తున్నారని అన్నారు. లబ్ధిదారులు చాలామంది పూర్తి చేశారని, కొంతమంది లబ్ధిదారుల గృహాలు నిర్మాణాలు చేపట్టి మధ్యలో ఆగిపోయి ఉన్నాయని అన్నారు ప్రభుత్వము నుండి బిల్లులు వస్తాయని ఎదురుచూస్తూ, బిల్లుల కోసం గృహ నిర్మాణ సంస్థ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు గృహ నిర్మాణ అధికారులను సంప్రదించగా లబ్ధిదారుల నివేదికను సర్వే నిర్వహించామని, నిధులు మంజూరు చేసిన వెంటనే లబ్ధిదారుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తారని తెలిపారని చెప్పారు చాలామంది ఇల్లు లేక అద్దె ఇంట్లో నివాసాలు ఉంటున్నారని, అప్పులు చేసి ఇంటి నిర్మాణాలు చేపట్టారని వడ్డీ కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్ బిల్లులు చెల్లించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

విశాలాంధ్ర-సి ఎస్ పురం : ఎన్నికల హామీలు అమలు చేయకుండా కల్లబొల్లి మాటలతో సుపరిపాలన పేరుతో గ్రామాల్లో తిరుగుతున్న కూటమినేతలను పార్టీ శ్రేణులు ,ప్రజలు, ఎన్నికల హామీలు ఎందుకు అమలుచేయలేదో నిలదీయాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి ,జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు కె కె రాజు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముందుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ (రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో) సంబంధించిన క్యూ ఆర్ కోడ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కదిరి బాబూరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్‌తో పాటు మరో 143 హామీలతో ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి ఏడాదైనా వాటిని అమలు చేయకుండా ప్రజలను తీవ్ర మోసం చేస్తున్నారని కదిరి బాబూరావు విమర్శించారు. సుపరిపాలన పేరుతో గ్రామాలకు వచ్చే టీడీపీ నేతలను యువకులకు నిరుద్యోగ భృతి, ఉపాధి అవకాశాలు ఎక్కడా అని, మహిళలకు ఉచిత బస్సు ,ఆడబిడ్డ నిధి ,విద్యార్థుల తల్లులు తల్లికి వందనం బిడ్డలందరికి ఎందుకు ఇవ్వలేదో, రైతులకు అన్నదాత సుఖీభవ ఎందుకు ఇవ్వలేదో నిలదీయాలని పిలుపునిచ్చారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక టిడిపి కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన ఆర్థిక సహాయ చెక్కులను లబ్ధిదారులకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలలో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా సీఎం నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారులకు కొంత మేర ఆర్థిక సహాయం మంజూరుచేయడం జరుగుతోందని, అందులో భాగముగా ఈ రోజు నియోజకవర్గంలో 45 మందికి 77 లక్షల 33 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

బౌద్ధ ధర్మంలో శీలం,జ్ఞానమే ప్రధానం

బౌద్ధ పాదయాత్రలో వక్తలు

విశాలాంధ్ర-ఒంగోలు: ఆషాడ పౌర్ణమి సందర్భంగా ఒంగోలు పట్టణ మందు బౌద్ధ ధర్మ ప్రచార కేంద్రం ఆధ్వర్యంలో బౌద్ధ ధర్మ ప్రచార పాదయాత్ర నిర్వహించడం జరిగింది. పాదయాత్ర మంచి పుస్తకం షాపు వద్ద నుండి బయలు దేరి ట్రంకు రోడ్డు, గానుగ పాలెం, రంగారాయుడు చెరువు మీదుగ సాగి గాంధీ పార్కు వద్ద బుద్ధ వందనం, అంబేద్కరు వందనంతో ముగిసింది. ఒంగోలు పట్టణంలో సుమారు మూడు కిలోమీటర్లు రహదారికి ఇరువైపుల ప్రజలకు బౌద్ధ ధర్మ అవగాహన కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం జరిగిన ముగింపు సభలో సభలో పాల్గొన్న ది బుద్దిస్ట్ సొసైటి ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ ట్రస్టీ ఉపాసక వై.హిరిబాబు మాట్లాడుతూ సుమారు 2533 సంవత్సరాల క్రితం గౌతమ బుద్ధుడు శీలము, జ్ఞానము ప్రధానంగా ఆషాడ పౌర్ణమి రోజున అష్టాంగ మార్గాన్ని బోధించాడని, ప్రపంచ వ్యాప్తంగా మానవ సమాజంలో అశాంతి, దుఃఖము నెలకొనియున్నాయని, ఈ సమస్యలకు ఆ నాడే తథాగత గౌతమ బుద్ధుడు పంచ శీల, అష్టాంగమార్గం ద్వారా పరిష్కారం చూపించాడని తెలియజేశారు.కందుకూరు ధర్మ చక్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉపాసక జి.హరిప్రసాదరావు సిద్ధార్థ గౌతముడు జ్ఞానోదయం పొంది బుద్ధుడు అయిన తరువాత తను కనుగొన్న దుఃఖ నివారణ మరియు నిర్వాణ మార్గాన్ని తన ఐదుగురు శిష్యులకు ఆషాడపౌర్ణమి రోజున తెలియజేశాడని, ఆ రోజును ధర్మ చక్ర పరివర్తన దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని తెలియజేశారు. బి.ఎస్.ఐ. జాతీయ నాయకులు వై.నాగేశ్వరరావు మాట్లాడుతూ జులై 21వ తేదిన ఒంగోలు అంబేద్కర్ భవనం నందు ప్రదర్శన జరిగే "బుద్ధునితో నా ప్రయాణం" అనే అంబేద్కర్ నాటకాన్ని బౌద్ధాభిమానులు, అంబేద్కర్ అభిమానులు సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఐ జిల్లా అధ్యక్షుడు ఉపాసక వై.మహేష్ నాగ, బి.ఎస్.ఐ కార్యకర్తలు, రైతు సంఘం నాయకులు చుండూరి రంగారావు, బహుజన రచయిత కత్తి కళ్యాణ్, సింగరాయకొండ బౌద్ధ దమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ అల్లు వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా బి.ఎస్.పి నాయకులు లక్ష్మీనారాయణ, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, సి.పి.ఐ.ఎం.ఎల్ నాయకులు బి.సుబ్బారావు, గిరిజన సంఘం నాయకులు పి.సత్యం, ఎ.ఐ.బి.ఎస్.పి నాయకులు టి. వెంకట స్వామి, బి.సి సంఘ నాయకులు జి.మస్తానరావు, ఐ.ఎల్.పి నాయకులు డి.సుందరం, బౌద్ధాభిమానులు మురహరి,సుబ్బారావు, పి.మోహనరావు, ఏడుకొండలు, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీ హర్షిణీ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో రసాయనశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న ఎల్.రవికాంత రెడ్డికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. పిహెచ్‌డి సాధించిన రవికాంతరెడ్డి ని కాలేజ్ డైరెక్టర్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కవిత,కాలేజీ డీన్ అంజనేయులు,జీఎం శివరామ్,సిజి కాలేజ్ ప్రిన్సిపాల్ పి పి శ్రీనివాసుల రెడ్డి, ఏవో ర్యాంకర్ శ్రీను, క్యాంపస్ ఇంచార్జ్ ధరీష్ , ప్రతాప్ మరియు అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది తమ అభినందనలు తెలియజేశారు.

బొద్దికూరపాడుకు బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించండి

విశాలాంధ్ర - తాళ్లూరు: బొద్దికూరపాడుకు పలు ఆర్టీసీ సర్వీసులు పునరిద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. పొదిలి డిపోకి చెందిన బస్సు బొద్దికూరపాడు మీదుగా ఒంగోలు క ఉదయం 11.15 నిముషాలకు వస్తుంది. అయితే ఆ బస్సు 40 రోజుల క్రిందట రద్దు చేసారు. తిరిగి ఆ సర్వీస్‌ను పునరుద్ధరించలేదు. అదే విధంగా కోవిడ్ కి ముందు పొదిలి నుండి విజయవాడ వెళ్ళు బస్సు సర్వీస్ ఉన్నది. బస్సు రాజంపల్లి, కొత్త పల్లి, బొద్దికూరపాడు, వెలుగు వారి పాలెం, నాగంబొట్ల పాలెం, తూర్పుగంగవరం, తాళ్లూరు, అద్దంకి, రేణంగి వరం మీదుగా విజయవాడ వెళ్ళు సర్వీస్ మంచి ఆక్యూపెన్సీ తో నడిచేది. తర్వాత కాలంలో ఆ సర్వీస్‌ను కూడ రద్దు చేసారు. ఆ రెండు సర్వీస్‌ల రద్దుతో బొద్దికూరపాడు సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచి మండా శ్యామ్యూల్ , ఎంపీటీసీ బాల కోటయ్య, ఉప సర్పంచి పులి ప్రసాద్ రెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం సన్నపు రెడ్డి అంజి రెడ్డి, పలువురు గ్రామ పెద్దలు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డిని కలిసి రెండు సర్వీస్‌లు ఏర్పాటు చేయించాలని కోరారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని ప్రజలు ఇబ్బందులను తీర్చాలని కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు సన్మానం

విశాలాంధ్ర -తాళ్లూరు: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కైపు వెంకట క్రిష్ణా రెడ్డి శనివారం విజయవాడలో జరిగిన కార్యవర్గ సమావేశంలో కలిసి సన్మానించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. కరేడు రైతులు సమస్యలపై, బీజేపి కార్మికుల వ్యతిరేక చట్టాలపై ఎటువంటి పోరాటాలు చెయ్యాలన్న విషయమై వైఎస్ షర్మిల దిశా నిర్దేశం చేసినట్లు కెవి క్రిష్ణా రెడ్డి తెలిపారు.

ట్రాక్టర్‌పై నుండి పడి మహిళ మృతి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని తిరగలదిన్నె గ్రామ సమీపంలో ట్రాక్టర్ పై నుండి పడి మహిళ మృతి సంఘటన శనివారం జరిగింది. వివరాలు మేరకు కంభం పాడు గ్రామానికి చెందిన మేకల అంజమ్మ (49) ఇసుక ట్రాక్టర్ కూలికి వెళ్లింది. వాగులో ఇసుక తీసుకొని వస్తూ 565 జాతీయ రహదారి ఎక్కే సమయంలో అదుపుతప్పి రోడ్డు అవతల ఎగిరి పడింది. దీంతో మహిళ కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. మృతిరాలకు ఒక కూతురు, ఇద్దరు కుమా రులు ఉన్నారు. ఎస్సై టి కిషోర్ బాబు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతురాలు కుటుంబ సభ్యులు వసంతరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కనిగిరి పోస్టుమార్టంకి శవాన్ని తరలించారు.

సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం,ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యోగావకాశలపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాల్ లో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి తెలియజేశారు. చెన్నైకి చెందిన విఐ మైక్రోసిస్టమ్స్ ప్రయివేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి. విజయరాజేశ్వరన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా నాలుగో సంవత్సరం చదువుతున్న ఈసీసీ, ఈఈఈ విద్యార్థులకు ఇండస్ట్రీ 4.0,డిజిటల్ ట్విన్ సాంకేతిక పరిజ్ఞానం, సైమెన్స్ కోమోస్ పిఎల్‌సి, ఐటి 2050 గెటవేలు, ఎఐ,ఎఆర్,విఆర్ లను పరిశ్రమల్లో ఎలా ఉపయోగిస్తారో వివరించారు. అంతేకాకుండా ఈ టెక్నాలజీలకు సంబంధించి ఉద్యోగ అవకాశాలను కూడా తెలియజేశారు. అనంతరం ఈఈఈ, ఈసీఈ విద్యార్థులకు ప్లేస్ మెంట్ డ్రైవ్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్యమెహర్, కళాశాల ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ జాఫర్, ఈసీసీ హెచ్ వోడీ డాక్టర్ హిమబిందు, డాక్టర్ నవనీత కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

- రూ.10.50 కోట్లతో పోలూరు వయా విజంనంపాడు తిమ్మ రాజు పాలెం రోడ్డు నిర్మాణం
- రూ.65 లక్షలతో బొల్లాపల్లి రహదారికి మోక్షం
- ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు వెల్లువ

విశాలాంధ్ర-యద్దనపూడి : పర్చూరు నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో కోట్లాది రూపాయల నిధులతో రహదారుల అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఐదేళ్ల సరైన రహదారి లేక అవస్థలు పడిన ప్రజలు, వాహనదారులు ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. శనివారం నేషనల్ హైవే 16 నుంచి బొల్లాపల్లి వరకు, పోలూరు వయా విజంనపాడు, తిమ్మరాజుపాలెం రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. మార్టూరు మండలం బొల్లాపల్లి రోడ్డు నిర్మాణానికి రూ.65 లక్షలు నిధులు మంజూరయ్యాయి. అలాగే పోలూరు వయ్యా విజంనంపాడు తిమ్మరాజు పాలెం రోడ్డు నిర్మాణానికిరూ.10.50 కోట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు ప్రత్యేక కృషితో నిధులు మంజూరయ్యాయి. గత ఐదేళ్ళ అస్తవ్యస్త అధ్వానపు రహదారులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే ఏలూరి అధికారుల ఆదేశం చారు. దీంతో పనులు ప్రారంభిం చారు. బొల్లాపల్లి రోడ్డు, విజంనపాడు నుంచి తిమ్మరాజు పాలెం రహదారులు బీటీ రోడ్లతో కళకళలాడనున్నాయి.

మైనర్ డ్రైవింగ్ ఉపేక్షించేది లేదు

- ట్రాఫిక్ ఎస్సై పవన్

విశాలాంధ్ర - చీరాల టౌన్ : చీరాల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ ఎస్సై పవన్ కుమార్ తన సిబ్బందితో మైనర్ డ్రైవింగ్ ట్రిబుల్ రైడింగ్‌పై ప్రత్యేక డ్రిల్ నిర్వహించారు. వాహనం నడుపుతున్న మైనర్ పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులను పిలిపించి వారితో చిన్న వయసులో పిల్లలకు వాహనాలు ఇవ్వటం ప్రమాద కరమని, అలా ఎట్టి పరిస్థితుల్లోనూ 18 లోపు పిల్లల్ని ప్రోత్సహించవద్దని తెలియజేశారు. వాహనాలకుసరైన పత్రాలు, వాహనదారుడుకు హెల్మెట్ లేని వారికి హెల్మెట్ ధరిస్తే ప్రమాదాలు తగ్గించవచ్చని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. తన పరిధిలో ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఉంటే తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తానని మైనర్లకి ద్విచక్ర వాహనాలు ఇస్తే తల్లి దండ్రులపైనే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. వారితో పాటు ట్రాఫిక్ కానిస్టేబుల్ గోపికృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

5జీ సేవల పేరుతో గుంటలు త్రవ్వి ఒదిలివేశారు

- రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : పట్టణంలో 5జీ సేవల పేరుతో ప్రైవేట్ కాంట్రా క్టర్ అస్తవ్యస్తంగా గుంటలు త్రవ్వి ఒదిలేస్తున్నరాని దీనిపై మున్సిపల్ అధికా రులు చర్యలు తీసుకోవాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబ శివరావు అన్నారు. పట్టణంలో విజయలక్ష్మిపురం, నరాలశెట్టివారి పాలెంలోనే కాకుండా పలు ప్రాంతాలలో ఒక ప్రవేట్ టెలిఫోన్ కంపెనీ 5జీ సేవల పేరుతో ఇష్టానుసారంగా గుంతలు త్రవ్వి వాటిని పక్కాగా పూడ్చకుండా తాత్కాలికంగా గుంటలకు మెరుగులు దిద్దుకుంటూ తమ పబ్బాన్ని గడుపుకుంటున్న ప్రవేట్ కాంట్రాక్టర్ యొక్క తీరుతో పట్టణంలోని అంతర్గత రహదారుల పరిస్థితి దారుణంగా తయారు అయిందన్నారు. పట్టణంలో ప్రైవేట్ కాంట్రాక్టర్ అస్తవ్యస్తంగా త్రవ్వి ఒదిలేసిన గుంటల వలన అనేక రకాల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, సిమెంట్ రోడ్లు కూడా దెబ్బతినే అవకాశం ఉన్నందున మున్సిపల్ అధికారులు త్వరగా స్పందించి ఎలాంటి అనర్థాలు జరగక ముందే పట్టణ వ్యాప్తంగా ప్రవేట్ కంపెనీ వ్యక్తులు అస్తవ్యస్తంగా త్రవ్వి ఒదిలేస్తున్న గుంటల ను పూడ్చ వేయాలని కోరారు.

వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : వాహనదారులు తప్పని సరిగా ప్రభుత్వ నిబంధ నలు పాటించాలని వాహ నాలకు సంబంధించిన ధ్రువపత్రాలు అన్ని కలిగి ఉండాలని కర్లపాలెం ఎస్సై రవీంద్ర సూచించారు. శనివారం మండల పరిధిలోని యాజలి హైవే వద్ద వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాద న్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఎస్సై వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కామేశ్వరరావు కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండలం లోని అనంతవరం గ్రామంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా అనంతవరం గ్రామానికి 9 సంవత్సరాలు సర్పంచ్‌గా పనిచేసి గ్రామ అభివృద్ధికి కృషి చేసిన పెదవల్లి కామేశ్వరరావు కుటుంబ సభ్యులతో కొద్దిసేపు గడిపి యోగక్షేమం అలా అడిగి తెలుసుకున్నారు. కామేశ్వరరావు తెలుగుదేశం పార్టీకి, ఎమ్మెల్యే ఏలూరికి వినయ విధేయుడు, కావటంతో ప్రత్యేకంగా వారి గృహానికి వెళ్లి కామేశ్వరరావు భార్యను ఉసేనమ్మ, కుమారులు శ్రీనివాసరావు, సాంబశివరావులను, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం పనిచేసిన వారి కుటుంబ సభ్యులను పార్టీ ఎప్పుడూ మర్చిపోదన్నారు. కామేశ్వరకుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ టిడిపి నాయకులు గుద్దే తారక రామారావు, కొరటాల వంశీ కృష్ణ, నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంత రావు, పోపూరి సాంబశివ రావు, రావి శ్రీనివాసరావు, కొరటాల వీరయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏల్చూరులో సుపరిపాలన తొలి అడుగు

విశాలాంధ్ర-సంతమాగులూరు : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా ఆదివారం ఏల్చూరులో ప్రజలకు వివరించడానికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీపీ నేత దుద్దేల చిన్న గాలెయ్య శనివారం చెప్పారు. తొలుత కూటమి నేతలతో కలిసి ఉదయం 7.30 గంటలకు 1వ వార్డు పరిధిలోని కుంచాల సుబ్బారావు ఇంటి దగ్గర నుంచి గడపగడపకు వెళ్లి అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కర పత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. సభ్యత్వం పొందిన వారికి ఐడీకార్డులు అందజేస్తామన్నారు. కావున టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అద్దంకి డిపో నుండి తిరుపతికి బస్ సర్వీస్

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి ఆర్టీసీ డిపో నుండి తిరుపతికి నూతన ఎక్స్‌ప్రెస్ సర్వీస్ నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రామ మోహన్‌రావుశనివారం తెలిపారు. బస్సు ప్రతిరోజు రాత్రి 8:30 గంటలకు అద్దంకిలో బయలుదేరి ఉదయం 4:15 గంటలకు తిరుపతికి చేరుకుంటుందన్నారు. చార్జి రూ.440లు చెల్లించవలసి ఉంటుందన్నారు. ఈ సర్వీస్‌కు రిజర్వేషన్ సదుపాయం కూడా కల్పించినట్లు తెలిపారు. ప్రయాణికులు తిరుపతి బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హెపటైటిస్ బీసీ పరీక్షలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్ఐవి నివారణ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు హై రిస్క్ ఉన్న వ్యక్తులకు హెపటైటిస్ బి,సి పరీక్షలు స్థానిక ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణ విభాగం, జిల్లా మెడికల్, హెల్త్ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ క్యాంపును నిర్వహించారు. ఈ శిబిరంలో అనుమా నిత వ్యక్తులకు పరీక్షలు నిర్వహించి పాజిటివ్‌గా వచ్చిన వారికి వ్యాక్సిన్ అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవితో పాటు ఇతర వైరస్ ఇన్ఫెక్షన్లు అరికట్టడంలో ఇది ముఖ్యమైన ముందడుగు అన్నారు. శుక్రవారం స్థానిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైరిస్క్‌లో ఉన్నవారికి గ్రామ సిరి సందు పనిచేస్తున్న ఏఎన్ఎం అనిత ఆధ్వర్యంలో హెపటైటిస్ పరీక్షలు నిర్వహించి అందులో పాజిటివ్‌గా వచ్చినవారికి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిరి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

భర్త అదృశ్యంపై భార్య ఫిర్యాదు

విశాలాంధ్ర - సంతమాగులూరు : మక్కెనవారిపాలెం గ్రామానికి చెందిన ఉదరగుడి సురేష్ అనే వ్యక్తి కనిపించడం లేదని భార్య నాగవేణి సంతమాగులూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై పట్టాభి రామయ్య తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 8న సురేష్ బాపట్ల సమీపంలో ఉన్న నరసపాలెంలోని బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి అదేరోజు సాయంత్రం 8 గంటలకు మార్టూరు వచ్చి ఇంటికి వస్తున్నానని భార్య నాగవేణికి ఫోన్ ద్వారా సమాచారం అందజేశారు. ఆ తర్వాత ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చినట్లు ఆమె తెలిపినట్లు ఎస్సై చెప్పారు. నాటి నుంచి నేటి వరకు బంధువులతో కలిసి చుట్టుపక్కల గ్రామాల్లో విచారించిన ఫలితం లేకపోయిందని బాధితురాలు తెలిపారు. దీంతో నాగవేణి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇచ్చినట్లు పేర్కొన్నారు. సురేష్ ఎత్తు 5 అడుగుల 5 అంగుళాలు ఎరుపు రంగు కలిగి ఉండి, ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు మెరూన్ రంగు నిండు చేతుల చొక్కా, తెలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, సదరు వ్యక్తి గురించి తెలిస్తే సంతమాగులూరు ఎస్సై 9121102168 నంబరుకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

వైసీపీ మండల కమిటీలో దళితులకు తీవ్ర అన్యాయం

విశాలాంధ్ర - పర్చూరు : వైసీపీ పర్చూరు మండల కమిటీ పదవులలో దళితు లకి తీవ్ర అన్యాయం జరిగిందని పర్చూరు నియోజకవర్గ దళిత నాయకులు గుజ్జర్లపూడి చిన్నబుంగా వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో క్రియాశీలంగా పనిచేస్తున్న దళితులకు అన్యాయం జరిగిందని, పార్టీలో అధమ స్థాయిలో ఉన్నవారికి జిల్లా స్థాయి పదవులు ఇస్తూ దళితులకు గ్రామ స్థాయి పదవులు ఇవ్వటం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ఇచ్చినటువంటి గ్రామ స్థాయి పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం పార్టీ కోసం పనిచేస్తాము అని తెలియపరచారు. గ్రామ స్థాయి పదవికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. పార్టీలోనే కొనసాగుతు 2029లో జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసే విధంగా కృషి చేస్తాము అని వారు తెలిపారు.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా శ్రీనివాసమూర్తి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది అనగాని శ్రీనివాసమూర్తి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు రేపల్లెలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు గరిగిపాటి వెంకట గిరిధర్, ప్రధాన కార్యదర్శి ఉప్పాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎం.శివరాం ప్రసాద్, ఎక్స్ ఏజిపి దారం సాంబశివరావు, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, శ్రీనివాసమూర్తికి అభినందనలు తెలిపారు. రేపల్లె ప్రెస్ క్లబ్ తరపున అధ్యక్షులు వాగోలు బాబురావు, కార్యదర్శి ఆర్. శ్రీనివాసరావులు శ్రీనివాసమూర్తికి అభి నందనలు తెలిపారు. ఏపీపీగా నియమితులైన శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కి, టీడీపీ నేత శివప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.

నేడు బల్లికురవలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - బల్లికురవ : మండల కేంద్రమైన బల్లికురవలో తేజ నర్సింగ్ హోం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం జరుగుతుందని తేజ నర్సింగ్ హోం ప్రతినిధులు తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఉదయం 9 గంటల నుండి 3 గంటల వరకు వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా తేజ నర్సింగ్ హోం ప్రతినిధులు కోరారు.

కమ్యూనిటి హాల్‌కు భూమి పూజ

విశాలాంధ్ర-కారంపూడి: పట్టణంలోని వడ్డెర బజారులో కమ్యూనిటి హాలుకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి భూమిపూజ చేశారు. శనివారం ఆ కాలనీలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటిం టికి టీడీపీ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన భూమిపూజలో పాల్గొన్నారు. కమ్యూనిటి హాలు నిర్మాణానికి రూ20 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పంగులూరి పుల్లయ్య, ఎంపీపీ గాదిపర్తి రమాదేవి పూర్ణయ్య, సర్పంచ్ బాణావతు సరస్వతిబాలునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరి, బాలవెంకటేశ్వర్లు, కొమెర లక్ష్మయ్య, బాలరాజు, కర్నా సైదారావు, తోట అబ్బాయి, రంగా, మస్తాన్‌జాని, బాలకృష్ణ, కృష్ణ,పంగులూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యం, ఆనందమే ప్రధానం : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రజలకు మెరుగైన కంటివైద్యం అందించాలన్న సదాశయంతో ప్రభుత్వం కొన్ని వైద్యసంస్థలతో కలిసి వైద్యసేవలు అందిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శంకర్ నేత్రాలయం వంటి ఆసుపత్రులు ప్రజలకు అందించే సేవల్లో ప్రభుత్వ తోడ్పాటు కూడా ఉందన్నారు. కంటి ఆపరేషన్లు చేయించుకునే ఒక్కో వ్యక్తికి ప్రభుత్వం రూ. 2వేల ఆర్థిక సాయం అందిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన 36వ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 35వ వైద్య శిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచిత కళ్లద్దాలు అందించారు. అనంతరం దండమూడి హెల్త్ ఆఫీస్ సర్వీస్ (డీ.హెచ్.ఓ.ఎస్) వారు అందు బాటులోకి తెచ్చిన అధునాతన వైద్యపరీక్షల యంత్రాన్ని ప్రత్తిపాటి లాంఛనంగా ప్రారంభించారు. యంత్రంతో 42 రకాల వైద్యపరీక్షలు చేయవచ్చని, అతి తక్కువ ఖర్చుతోనే ప్రజలకు పరీక్షలు నిర్వ హిస్తామని డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్ దండమూడి అరవింద్ కుమార్, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి తెలియ చేశారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఇప్పటివరకు శంకర్ నేత్రాలయం, మణిపాల్, కిమ్స్, సెంటినీ వంటి వైద్యసంస్థలతో కలిసి 36 వైద్య శిబిరాలు నిర్వ హించిందన్నారు. కుల..మతాలకు అతీతంగా పేదలకు సేవచేసే భాగ్యం ఫౌండేషన్‌కు దక్కడం గొప్ప విషయమన్నారు. త్వరలోనే టీటీడీ ఆధ్వర్యంలోని బర్డ్ ఆసుపత్రితో కలిసి ఉచిత కీళ్లమార్పిడి చికిత్సలు కూడా చేయబోతున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జగదీశ్ నేతృత్వంలోని బృందం పేదలకు మోకాళ్ల సంబంధిత వైద్యసేవలు అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజల ఆరోగ్యపరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో శంకర్ ఆసుపత్రి శ్రీనివాసరావు, డాక్టర్ సుధీర్, మాజీ ఎమ్మెల్యే కందిమళ్ళ జయమ్మ, డాక్టర్ ముద్దన రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్, పఠాన్ సమద్ ఖాన్, మద్దుమలా రవి కందుల రమణ, కంచర్ల శ్రీనివాసరావు, మారెళ్ళ అప్పారావు, పట్టణ సిఐ రమేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షునిగా గంగినేని

విశాలాంధ్ర-నూజెండ్ల : మండలం లోని కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన గంగినేని రాధాకృష్ణమూర్తిని టీడీపీ మండల అధ్యక్షునిగా నియా మకం చేసినట్లు పార్టీ కార్యాలయ వర్గం తెలిపింది. మండల అధ్యక్షు నిగా కష్టపడే వారికి అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశ్యంతోనే ఎమ్మెల్యే జీవీ ఆంజ నేయులు రాధాకృష్ణను నియమించినట్లు తెలిపారు. రాధాకృష్ణమూర్తి మాట్లా డుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చిన ఎమ్మెల్యే నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పనిచేస్తానని, నాయకులందరిని కలుపుకుని పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. నాయకులు, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. తన ఎంపికకు కారకులైన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావుకు, మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనాథ శవానికి ఆదర్శ ఫౌండేషన్ అన్ని తానై అంత్యక్రియలు చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులు పి.వి.సురేష్ బాబు, అధ్యక్షులు పూవ్వాడ క్రిష్ణ, సభ్యులు నాగూర్ (సర్కార్), నాగార్జున, కామేపల్లి సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ. అనాథ శవాలకి అంత్యక్రియలు చేయడం అశ్వమేధ యాగం చేసిన పుణ్యాన్ని ఇస్తుందని చెబుతూ వినుకొండ పట్టణంలో పలు స్వచ్ఛంద సేవా సంస్థలు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నాయి. సమాజ హిత కార్యక్రమాలు చేసే సేవా సంస్థలు ఈ సందర్భంగా ప్రేమ పూర్వక శాల్యూట్ చేశారు.

బాబు షూరిటీ మోసం గ్యారంటీ

విశాలాంధ్ర - వినుకొండ : బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్ర మంలో భాగంగా వైసీపీ వినుకొండ నియోజకవర్గ విస్తృత స్థాయి సమా వేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ పార్లమెంటు సభ్యులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు పూనరి గౌతమ్ రెడ్డి, గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందింది అంటే కేవలం బ్రహ్మనాయుడు వల్లే అని, వినుకొండ అభివృద్ధి అంటే బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా బ్రహ్మనాయుడు అంటే వినుకొండ అభివృద్ధి అని, అంతేకాదు ఒకసారి బ్రహ్మనాయుడు సొంత గ్రామాన్ని చూద్దాం, జీవి ఆంజనేయులు సొంత గ్రామాన్ని చూద్దాం, ఏ గ్రామం ఎక్కువ అభివృద్ధి చెందిందో ఎవరు ఎక్కువ అభివృద్ధి చేశారు అనేది కూడా మనం ఎప్పుడు చూసినా అర్థం అయిపోతుందని, ఆంజనేయులు సొంత గ్రామానికి కూడా రోడ్డు వేయించింది బొల్లా బ్రహ్మనాయుడే అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరు భయపడవద్దని, కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా భరించి రేపు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి 2.0 చూపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వ పాలన

విశాలాంధ్ర-దుగ్గిరాల : ఏ రాష్ట్రం లో లేని విధంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలపరుస్తుందని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు అన్నారు. శనివారం దుగ్గిరాలలో సుపరిపాలనలో భాగంగా ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. జనం మెచ్చేలా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగిస్తుందని కొనియాడారు. రాష్ట్రాన్ని మెరుగైన పాలన వైపు ముందడుగు వేస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నారని ఆయన అన్నారు. ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో తీసుకువచ్చిన పెను నూతన సంస్కరణలు వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని, దానిలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగి అత్యధిక మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దు తున్నారని అన్నారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి శ్రీ గూడూరు వెంకటరావు, మంగళగిరి నియోజకవర్గ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావు ,తెలుగుదేశం పార్టీ నాయకులు పర్వతగిరి హర్ష, గద్దె శ్రీనివాస్, పటాన్ జున్ను ఖాన్, ట్రాక్టర్ సాధిక్, నక్కా చిరంజీవి దాసరి బాబురావు ,ఎద్దు ప్రసాద్ షేక్ కాలేషా, పఠాన్ లియాఖత్ ఖాన్ దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

ఖాట్మండ్ సభకు న్యాయవాది వేణుగోపాల్ ఎంపిక

విశాలాంధ్ర-సత్తెనపల్లి : నేపాల్ రాజధాని ఖాట్మండులో ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న 19వ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డెమో క్రటిక్ లాయర్స్ సెమినార్‌కు హాజరుకానున్న భారతదేశ న్యాయవాదుల ప్రతి నిధి బృందంలో డెలిగేట్‌గా సత్తెనపల్లి న్యాయవాది, సామాజిక కార్యకర్త నరిశేటి వేణుగోపాల్ ఎంపికయ్యారు. నేపాల్ రాజధాని ఖాట్మండు ఇంటర్నేష నల్ ఎయిర్‌పోర్ట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ సెమినార్‌లో ప్రపంచ వ్యాప్తంగా న్యాయ వ్యవస్థలో వస్తున్న మార్పులతో పాటు పలు సామా జిక, ఆర్థిక, రాజకీయ అంశాలు, న్యాయవాదుల రక్షణ తదితర అంశాలపై సెమినార్లు జరిపి ఇంటర్నేషనల్ డిక్లరేషన్ కాన్ఫరెన్స్ ఆమోదించనుంది. ఇండియా నుంచి డెలిగేట్‌గా సత్తెనపల్లి న్యాయవాది, సామాజిక కార్యకర్త నరిశేటి వేణుగోపాల్ ఎంపిక కావడం పట్ల న్యాయవాదులు, పురప్రముఖులు అభినందనలు తెలుపుతూ పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

వర్షాలు లేక బెట్టకొచ్చిన పత్తి పంట

విశాలాంధ్ర-దుర్గి : సకాలంలో వర్షాలు పడక పత్తి పంట బెట్టకొచ్చిందని, పత్తి పంటలో పచ్చ దోమ సోకిందని, దానిని నివారణ చేయాలని రైతులకు పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి జీఎం జగ్గారావు సూచించారు. శనివారం దుర్గి మండలంలోని అడిగొప్పుల గ్రామంలో పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి జీఎం జగ్గారావు పత్తి పంటలు పరిశీలించారు. పత్తి పంటలో ప్ర స్తుతం పచ్చ దోమ ఆశించిందని, దీని నివారణకు ఆసిటమీప్రిడ్ 1 లీటర్ నీటికి 1 గ్రాము కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం లోటు వర్షపాతం వలన పత్తి పంటలో మొక్కలు వడ పడడం జరుగుతుందన్నారు. మొక్కలు బెట్టను తట్టుకొనుటకు మాల్టీ కే 19:19:19ను 1 కేజీ మందును 100 లీటర్ల నీటితో కలిపి పిచికారీ చేయాలని లేదా నానో యూరియా 1 ఎంఎల్ 1 లీటర్ నీటితో పిచికారీ చేయాలని తెలియజేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, అమృతలూరు మం॥,ఇంటూరు గ్రామం, డోర్ నెం.10-44 కాపురస్తులు వడ్డమూడి జ్యోతీంద్రనాథ్, S/o.సూర్యనారాయణ గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు తల్లి గారు అయిన వడ్డమూడి శివ కళ్యాణి గారి పేరుతో ది.27-11-1990న విక్రయ దస్తావేజు నెం.716/1990 యస్.ఆర్.ఓ.చెరుకుపల్లిలో రిజిస్టరు కాబడిన దస్తా వేజును నా క్లయింటు చెరుకుపల్లి రిజిష్ట్రారు ఆఫీసు వద్ద పని నిమిత్తం ది.30-06-2025నతీసుకొని వెళ్ళి తిరిగి ఇంటూరు లోని తన ఇంటికి వచ్చు క్రమంలో నా క్లయింటు తల్లి గారి పేరున గల ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెం.716/1990 పోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ నందు అందజేయాల్సిందిగా కోరడమైనది. ఒకవేళ సదరు దస్తావేజును ఎవరైనా దుర్వినియోగం చేసిన నా క్లయింటు తీసుకొను చట్ట పరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

షెడ్యూలు: గుంటూరు డి., చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రారులో చేరిన ఇంటూరి గ్రామం 6వ వార్డు లోని డి.నెం.683/1లో య.0-18 సెంట్లు, డి.నెం.596/1లో య.0-11సెంట్లు వెరసి రెండు నెంబర్ల ఏకఖండంగా ఉన్న య.0-28సెంట్లు మింజుమలె య.0-20 సెంట్లు భూమికి హద్దులు: తూర్పు: మోదుగుల చెంచా రెడ్డి ,సాంబి రెడ్డి, కల్లెం నాగిరెడ్డి వగైరాలకు గల 4గజముల వెడల్పు గల నడవ, దక్షిణం, పడమర: మోదుగుల చెంచా రెడ్డి వగైరాల భూమి, ఉత్తరం: సర్కారు రోడ్డు.

కోటంరాజు హరిశంకర ప్రసాద్, కోటంరాజు హనుమత్ వెంకట శివ కుమార్, అడ్వకేట్స్, డోర్ నెం.87-142/1, సాంబశివ నగర్, లాలుపురం రోడ్డు,చుట్టుగుంట, గుంటూరు,సెల్: 94903 43123

నేడు కేసానపల్లిలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని కేసానపల్లి గీతా గురు కులం ఉన్నత పాఠశా లలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహి స్తున్నట్లు ప్రిన్సిపాల్ అనిశెట్టి సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకా శాన్ని ఉపయోగించు కోవాలని ప్రజలను ఆయన కోరారు.

రైతులు పథకాలను సద్వినియోగం చేసుకావాలి

విశాలాంధ్ర-కారంపూడి: ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అందిచ్చే అన్ని పథకాలను, సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సలహాలను పాటిస్తూ యాంత్రికరణ పద్దతులను అనుసరిస్తూ పంటలు సాగు చేయటం ద్వారా అధిక దిగుబడులు పొంద తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకో వాలని జిలా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు తెలియజేసారు. శనివారం మండల వ్యవసాయా ధికారి పోట్ల నరసింహ రావుతో కలిసి మండలంలో ప్రతి పొలాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా రైతులలో మాట్లాడుతూ ముందుగా వేసిన ప్రత్తి పైర్లు ఎటువంటి చీడపీడలు లేకుండా పంటలు ఆరోగ్యకరంగా ఉన్నాయని, పురుగుమందులు పిచికారి చేయాల్సిన అవసరం లేదన్నారు. వర్షాలు ఆలస్యం అవుతున్న కారణంగా ప్రత్తి పంట వేసిన రైతులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలను లైసెన్సు ఉన్న దుకాణాలలో కొనాలని, కొన్న రసీదులు భద్రపరుచుకోవాలని తెలిపారు. కల్తీ విత్తనాలు ఎవరు అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియిజేసారు. విత్తన మొక్కజొన్న పంట వేసే రైతులు వ్యవసాయ శాఖతో అనుసంధానం చేసుకుంటూ వారికి తెలియ పరిచి, పంట వేసుకోవాలని, తద్వారా రైతులకు ఎటు వంటి ఇబ్బందికర పరిస్థితులు రాకుండా వ్యవసాయిశాఖ వారు పర్యవేక్షణ చేస్తారన్నారు. పంట వేసిన ప్రతి ఎకరాన్ని రైతులు పంట నమోదు చేయించుకోవాలని, తప్పక పంటల భీమాను తీసుకోవాలని కోరారు. విపత్కర పరిస్థితులలో పంటల భీమా రైతులకు ఆసరాగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఏడీ ఏ జగదీశ్వరరెడ్డి, సర్పంచ్ బాలు నాయక్, మాజీ మండల అధ్యక్షుడు చప్పిడి రాము ఉప ఎంపీపీ పూర్ణ చంద్రరావు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఆంజినేయులు, వ్యయసాయ శాఖా సిబ్బంది ప్రసన్న, హరిబాబు, వెంకటేష్, రమేష్, జగదీష్, రైతులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ

- పొదిలి వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు
- అధికారంలోకి వస్తే దెబ్బకు దెబ్బ తీస్తాం ఎవ్వరినీ వదిలిపెట్టం
- పాల్గొన్న బూచేపల్లి, అన్నా, ఐత్తుల, జంకె తదితరులు

విశాలాంధ్ర-మార్కాపురం : ఎన్నికల ముందు అధికారంలోనికి వచ్చేందుకు అక్కులు కట్టి సంతకాలు పెట్టి ప్రజలకు కూటమి. నాయకులు షూరిటీ బాండ్లు ఇచ్చారని, అవి ఇప్పుడు ఎక్కడ పూర్తిస్థాయిలో అమలవుతున్నాయో అర్థంకావడం లేదని, కళ్లార్పకుండా మోసం చేయడంలో బాబును మించినవారు ఎవరూ లేరని. వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు, దర్శిఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం మార్కాపురం పట్టణంలోని బి కన్వెన్షన్ హాలులో నియోజకవర్గ స్థాయి వైయస్సార్సీపి కార్యకర్తల సమావేశం, బాబు షూరిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నియో జకవర్గ ఇన్ఛార్జ్ అన్నా రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహనరెడ్డి కరోనాలో కూడా ఇచ్చిన హామీలన్నీ అమలుచేయగా అధికారంలోనికి వచ్చి ఏడాది దాటినా కూటమి ప్రభుత్వం మాత్రం ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయి oదన్నారు. గత నెలలో పొదిలి పట్టణంలో పొగాకు రైతులకోసం జగన్మోహన్రెడ్డి రాగా టీడీపి వారు రాళ్ళువేసి వైయస్సారసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారన్నారు. ఆ సభకు మార్కాపురం నియోజకవర్గం నుంచి స్వచ్ఛంధంగా 25వేల మంది ప్రజలు, కార్యకర్తలు రావడంతో తట్టుకోలేక పోయిన కూటమి నాయకులు వైయస్సా ర్సీపీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తాము దేన్నీ మర్చిపోమని, దెబ్బకుదెబ్బ తీస్తామని, ఎవరినీ వదిలేది లేదన్నారు. కార్యకర్తలెవ్వరూ ఆధైర్యపడవద్దని, ఏ సమస్య వచ్చినా అన్నా రాంబాబుతోపాటు తాము కూడా అండగా ఉంటామని స్పష్టం చేశారు. వెలుగొండ ప్రాజెక్టు పనులను 90 శాతం వైయస్ జగన్ పూర్తి చేశాడని, ఏడాది దాటినా మిగిలిన పనులను కూటమి ప్రభుత్వం చేయలేకపోతుందని అన్నారు. జగన్ 2.0లో కార్యకర్తలకు అగ్రస్థానం ఉంటుం దని, కార్యకర్తలే వైయస్సార్సీపికి ప్రాణమ న్నారు. ఇచ్చిన హామీలను అమలుచేసిన ఏకైక ముఖ్య మంత్రిగా వైయస్ జగన్మోహన్రెడ్డికి దేశంలోనే మంచిపేరుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్, వెన్నా హనుమా రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బాల మురళి కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోలమారు శ్రీనివాస రెడ్డి తదితరులు ప్రసం గించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

సిద్ధవరంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కూటమి ప్రభుత్వం సంవత్సర పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని సిద్ధవరం గ్రామంలో శని వారం మండల టీడీపీ నాయకులు ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గురించి ఇంటి యజమానులకు వివరించారు. తల్లికి వందనం ఉచిత సిలిండర్లు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లపై వివరించారు. త్వరలో అన్నదాత సుఖీ భవ పథకం కింద రైతన్నల బ్యాంక్ ఖాతాల్లో రూ.20వేలు డబ్బులు జమ చేయడం జరుగుతుం దని, ఆగస్టు నెలలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పిం చడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సంద ర్భంగా సంక్షేమ పథకాల కర పత్రాలు అందజే శారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్య క్షులు మూరబోయిన బాబూరావు, యూనిట్ ఇన్చార్జీలు పండిట్ ఏసయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు కిలారు బొంతయ్య కోకా వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు, కోడిమల వెంకటేశ్వర్లు సుభాని వీర బ్రహ్మచారి గురవయ్య , వెంకట్రావు తదితరులు. పాల్గొన్నారు.

గ్రీన్ అమరావతే లక్ష్యం

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతిని పచ్చని తోరణంలా తీర్చిదిద్ద డమే లక్ష్యంగా గార్డెనర్లు పని చేయాలని అమరావతి అభి వృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైర్పర్స న్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి సూచించారు. అమరావతి గ్రీనింగ్ ప్రాజెక్టుల్లో పనిచేయడానికి 29 గ్రామాల నుంచి ఎంపిక చేసిన మహిళలకు రాష్ట్ర జీబీసీ ఆధ్వర్యంలో పచ్చదనంకు దోహదపడే మొక్కల పెంపకం, సంరక్ష ణపై 21 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారికి శని వారం సచివాలయ ప్రాంగణంలోని సీఆర్డీఏ నర్సరీలో సర్టిఫికెట్లు అంద జేశారు. కార్యక్రమంలో లక్ష్మీ పార్థసారథి మాట్లాడుతూ గ్రీన్ అమరావతిగా తీర్చిద్దడానికి మూడు లక్షల మొక్కలు అవసరమని చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్ళు గ్రామాలలో చెట్లను గుర్తించి అధికారులకు తెలియ జేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా వినూత్న జాతుల వృక్షజాలాన్ని అమరావతి నగరంలో పెంచే విధంగా ప్రతి గార్డెనర్ కృషి చేయాలన్నారు. గార్డెనర్లుగా శిక్షణ పొందిన వారు తాము స్వయంగా తయారుచేసిన ఆకర్షణీయమైన పుష్పగుచ్ఛాలను ఉన్నతాధికారు లకు అందజేశారు. అనంతరం శిక్షణ పూర్తిచేసుకున్న గార్డెనర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ అర్బన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంకేవీ శ్రీనివాసులు, సీఆర్డీఏ హార్టికల్చర్ అడిషినల్ డైరెక్టర్ ఎం.హరిప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ బి.జాన్ బెన్ని పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ కూటమితోనే సాధ్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్రంలో శాంతి భద్రతల పరిర క్షణ ఎన్డీయే కూటమితోనే సాధ్య మని గుంటూరు పశ్చిమ నియో జకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. శనివారం స్థానిక నల్లచెరువు, యతిరాజా నగర్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేసిన హామీలను వివరిస్తూ, రూపొందించిన కరపత్రాలని ప్రజలకు వివరించి, వారి నుండి సమస్యలను స్వీకరించారు. 21వ డివిజన్ను మోడల్ డివిజన్గా తయారు చేస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. షేక్ ఇమ్రాన్, చిన్న మస్తాన్ వలి (నన్నే) తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన ఆహారంగా సిరిధాన్యాలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి ఆధునిక జీవనశైలిలో ప్రధాన ఆహా రంగా సిరిధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, అరికలు, సామలు, ఊదలు లాంటి వాటిని తీసుకోవాలని చిరుధాన్యాల నిపుణులు డాక్టర్ సరళ ఖాదర్ అన్నారు. సిరిధాన్యాలను ప్రధాన ఆహారంగా తీసుకోవ టం వలన బీపీ, షుగర్ లాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు. స్థానిక కొర్నెపాడు గ్రామంలో రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కర్షక్ సేవా కేంద్ర నిర్వహణలో జరుగుతున్న మూడు రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం 'సిరి ధాన్యాలతో జీవన సిరి' అనే అంశం పై కార్యక్రమం జరిగింది. డాక్టర్ సరళ ఖాదర్ మాట్లాడుతూ అనారోగ్య సమ స్యలకు పరిష్కారం సిరిధాన్యాలన్నారు. వీటిని తీసుకోవటం వలన శారీరక శ్రమ కూడా ఉండాలని అన్నారు. రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జొన్నలు, వరిగలు లాంటి ఆహారాలను తీసుకుంటే భవిష్యత్లో ఆరోగ్యం పదిలంగా ఉండే అవకాశం మెండుగా ఉంటుందని చెప్పారు.

ప్రారంభానికి నోచుకోని కోవిలంపాడు

గ్రామ సచివాలయ నూతన భవనం

విశాలాంధ్ర-సిఎస్పురం : మండల పరిధిలోని కోవిలం పాడు గ్రామ సచివా లయ నూతన భవనంను గత వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టి లక్షలాది రూపా యలతో నిర్మించి నిర్మాణ పనులు పూర్తిచేసి సంవ త్సరం దాటినప్పటికీ ఇంకా ప్రారంభానికి నోచుకో కపోవడంతో చాలాసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేసిన నేటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదని పలువురు గ్రామస్తులు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం గ్రామంలోని ఉర్దూ పాఠశాల గది ఖాళీగా ఉండటంతో అక్కడ సచివాలయ ంను ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నారు కానీ ఆ గది చిన్నది కావడంతో సచివాలయమునకు పనుల నిమిత్తం ప్రజలు ఎక్కువమంది ఒకేసారి వచ్చేసరికి నిలబడడానికి కూడా స్థలం లేదు సచివాలయ సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఇంత చిన్న గదిలో సచివాలయం నడపడం వల్ల సర్వీసుల కోసం వచ్చే గ్రామస్తులు గదిలోకి రావడానికి కూడా తగిన స్థలం లేకపోవడం, గాలి వెలుతురు సరిగా లేకపో వడం ప్రజలు ఎక్కువ మంది వస్తే కనీస సౌకర్యాలు లేక ప్రజలకు సేవలు అందించేందుకు అంతరాయం ఏర్పడి పిల్లలు వృద్ధులు మహిళలు ఎక్కువ సేపు నిలబడాల్సి వస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించి గ్రామ ప్రజలకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

కార్యకర్తను పరామర్శించిన దద్దాల

విశాలాంధ్ర-పామూరు రూరల్ : పట్టణానికి చెందిన జాజం శ్రీనివాసులు ఇటీవల మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ శనివారం సాయంత్రం మండల వైసీపీ నాయకులతో కలిసి శ్రీనివాసులు గృహానికి వెళ్లి పరామర్శిం చారు. ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. పామూరు మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ బాషా (బుజ్జి) గయాజ్, నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించుకోవాలి: లక్ష్మీపతి

విశాలాంధ్ర-తెనాలి : సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ రోడ్డులో అనధికారికంగా ఏర్పాటు చేసిన షాపులను సోమవారంలోగా తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతి తెలిపారు. వీటి వల్ల తహశీల్దార్ కార్యాలయం, 1టౌన్ పోలీసు స్టేషన్, కోర్టుకు వచ్చే వారికి ఇబ్బందులు కలుగుతున్నాయని, మురుగు కాలువలను శుభ్రం చేయడానికి అడ్డంకిగా మారాయన్నారు. షాపుల వారు మున్సిపాలిటికి సహకరించాలని, లేదంటే ఆక్రమణలను తొలగించి ఖర్చు వసూలు చేస్తామని హెచ్చరించారు.

కవి కమలారామ్కు ఎన్టీఆర్ అవార్డు

విశాలాంధ్ర-వినుకొండ: సాహితీరంగంలో తను చేసిన సేవలను గుర్తించి శనివారం హైదరాబాద్ త్యాగరాయగాన సభలో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు పురస్కారాన్ని పట్టణానికి చెందిన జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు, జాషువా సమాఖ్య గౌరవ అధ్యక్షులు, రచయిత కమలారామ్కి అందించారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ, జాతీయ అధ్యక్షులు రాజకుమార్ , జాతీయ కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి గంగా శ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అవార్డు తోపాటు గోల్డ్ మెడల్, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్ అవార్డు పొందిన కమలారామ్ ను పట్టణానికి చెందిన కవులు, కళాకారులు, ప్రముఖులు, మిత్రులు,జనవిజ్ఞాన వేదిక నాయకులు, జాషువా సమాఖ్య కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

నేడు 'ఫిజియోథెరపి, నేత్ర వ్యాధుల'పై ఆరోగ్య సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 13న ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఫిజియోథెరపి, నేత్ర వ్యాధుల'పై ఆరోగ్య సభ జరుగుతుందని ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరోగ్యాభిలాషులం దరూ ఈ ఆరోగ్య సభను ఉపయోగించుకోవాలని ఆయన వెల్లడించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

హామీలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం

– సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ

విశాలాంధ్ర – నిజాంపట్నం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందాయని సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ఆరోపించారు.నిజాంపట్నం మండలం బొర్రావారిపాలెంలో శనివారం సీపీఐ శాఖ 13వ మహాసభ శాఖ కార్యదర్శి బొర్రా నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ కార్మికులు సాధించుకున్న చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్ల కంపెనీలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారని ఆయన చెప్పారు. ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అర్హులైన పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయిన హామీ అమలు కాలేదని బాలాజీ విమర్శించారు.పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీల పెంచమని వాగ్దానం చేసిన చంద్రబాబు నాయుడు సంవత్సరం కాలంలో సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారాన్ని మోపారని బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ కార్యకర్తలు,ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని బాలాజీ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ నాయకులు బండారు శ్రీనివాసరావు, బొర్రా వెంకటస్వామి, ఎం.శ్రీనివాసరావు, క్రాప జయమ్మ, పున్నమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

– ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

విశాలాంధ్ర – చీరాల రూరల్ : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని నాయకులు,క్లస్టర్ ఇంఛార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,పట్టణంలోని 33 వార్డుల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. అన్నా క్యాంటిన్లని తెరిచి పేదల ఆకలి తీరుస్తున్నదన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మెగా డీఎస్సీ నిర్వహించిందని, ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తూ మహిళల అభిమానాన్ని చూరగొన్నదన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందించడానికి చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఇచ్చిన హామీలను మాత్రమే కాక ప్రజలకు మేలు చేసే అన్ని చర్యలు చేపడుతున్నదని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో విధ్వంస పాలన రాష్ట్రంలో నడిచిందని,ఇప్పుడు కూటమి సుపరిపాలనలో ప్రజలు జరుగుతున్న రాష్ట్రాభివృద్ధిని గమనిస్తూ సంక్షేమ ఫలాలను అందుకుంటున్నారన్నారు. ప్రజల వద్దకు వెళ్ళి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేయాలని,ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం చేస్తున్న కృషిని,రాష్ట్రాభివృద్ధికి చేపడుతున్న చర్యలు గురించి వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్‌రావు,గంజి పురుషోత్తం,ఎంఆర్ఎఫ్ హరీష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్ దొంగల బీభత్సం..!

- హడలిపోతున్న ప్రజలు, రైతులు
- పొలాల్లో రాగితీగలు, ఇళ్లలోని విలువైన వస్తువులే టార్గెట్
- పోలీసుల కళ్లుగప్పి యథేచ్ఛగా దొంగతనాలు
- వరుస చోరీలపై ఛాలెంజ్‌గా మారిన వైనం
- రాత్రివేళల్లో గస్తీ ఏర్పాటుకు వేడుకోలు

విశాలాంధ్ర-సంతమాగులూరు : మే 23న ఏల్చూరుకు చెందిన సిరిపురపు రమణారెడ్డి రైతుకు చెందిన పొలంలో విద్యుత్ తీగలలోని రాగి తీగలను దొంగలు ఎత్తుకెళ్లారు.ఈఏడాది దొంగతనం జరగడం నాలుగో సారి అని ఆవేదన వ్యక్తం చేశారు. తనలాగే మరో పదిమంది రైతుల పొలాల్లోని విద్యుత్ తీగలను గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించినట్లు వారు పేర్కొన్నారు.జూన్ 15న అడవిపాలెం పొలాల్లో వ్యవసాయ బోర్లకు విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేశారు.వాటికి అనుసంధానంగా ఉన్న విద్యుత్ తీగలను కత్తిరించి,అందులోని రాగి తీగలతో దొంగలు పరారయ్యారు. సుమారు 20మంది రైతుల పొలాల్లో 600మీటర్ల తీగలు చోరీకి గురైనట్లు వాపోయారు.అంతేకాకుండా భూగర్భంలో ఉన్న మోటార్లు లోపలే ఉండిపోయిన పరిస్థితి నెలకొంది.తీగలు కత్తిరించడం వలన వాటిని బయటకు తీసేందుకు వీలుపడదని రైతులు చెబుతున్నారు.జూన్ 24న కుందుర్రులో ఆలకుంట లింగయ్య ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లారు.సాయంత్రం వచ్చి చూసేసరికి బీరువా పగలగొట్టి, అందులో దాచుకున్న రూ.20వేల నగదు, 4గ్రాముల బంగారు ఆభరణాలు దుండగులు దోచుకెళ్లారు.జులై 8న కుందుర్రులోనే మహేంద్ర అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ముందు ఆవరణలో నిద్రిస్తున్నారు.ఇదే అదనుగా చోరులు ఇంటి వెనుక వైపు తలుపులు తెరిచి లోపలికి ప్రవేశించారు. బీరువాలో దాచిన రూ.2లక్షలు విలువైన బంగారు ఆభరణాలు, రూ.40వేల నగదుతో ఉడాయించారు.బాధితులు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేయగా, క్లూస్ టీం బృందం వచ్చి ఆధారాలు సేకరించారు. ఈనెల 10న కొమ్మాలపాడుకు 40మందికి పైగా రైతుల పొలాల్లోని విద్యుత్ తీగలను కత్తిరించి, అందులోని రాగితీగలను చోరులు అపహరించుకు వెళ్లారు.ఈ ప్రాంతంలో ఇదే తొలిసారి కాదని, ఇప్పటికే చాలా సార్లు వారి బారినపడినట్లు బాధితులు పేర్కొన్నారు.పైన పేర్కొన్న సంఘటనలు వెలుగులోకి వచ్చిన వాటిలో మచ్చుకు కొన్ని మాత్రమే. ఇటీవల కాలంలో సంతమాగులూరు మండలంలో దొంగలు బీభత్సం సృష్టిస్తూ అందినకాడికి దోచుకుంటున్న సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి.తాళాలు వేసిన ఇళ్లు, నిర్మానుష్యంగా ఉన్న విద్యుత్ బోర్లు ఏర్పాటు చేసిన పొలాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. వరుస దొంగతనాలతో ప్రజలు,రైతులు హడలిపోతున్నారు. రాత్రివేళ కంటిమీద కునుకు లేకుండా పోయిందని వాపోతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల ధనమాన ప్రాణాలకు పోలీసులు నిఘా పెంచి, పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

భూగర్భంలోనే విద్యుత్ మోటార్లు :

వ్యవసాయ బోర్లకు అనుసంధానం చేసే విద్యుత్ మోటార్లను చాలామంది రైతులు లోపల ఏర్పాటు చేస్తారు.ఎందుకంటే నీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా ఉంటాయి.చోరులు విద్యుత్ తీగలను కత్తిరించడంతో ఆ మోటారు బయటికి తీసేందుకు వీలుపడదు.దీంతో అవి భూగర్భంలో ఉండిపోతాయని రైతులు పేర్కొంటున్నారు. కొత్త మోటారు,

తీగలను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వాటి విలువ ఒకరకమైనవి సుమారు రూ.25-30వేల మధ్య ఉండవచ్చని, అదే పేరుగాంచిన కంపెనీలవి అయితే అంతకన్నా ఎక్కువగానే ఉంటుంది. రైతులకు ఇదొక అదనపు భారంగా మారింది.

అదునుచూసి మాటువేసి :

ఇళ్ల ముందర నిలిపిన వాహనాల్లోని పెట్రోలు,డీజిల్ ఇంధనాన్ని కొట్టేస్తున్న కేటుగాళ్ల ఆగడాలు నానాటికి పెచ్చురిల్లి పోతున్నాయి. ప్రస్తుతం వీరి చూపు పచ్చని పల్లెలపై పడింది.తమ విచ్చలవిడి జల్సాల కోసం ఎవరూ లేని ఇళ్లపై కన్నేసి విలువైన బంగారు ఆభరణాలు, నగదుతో ఉడాయిస్తున్నారు.పోలీసుల కళ్లుగప్పి యథేచ్ఛగా దొంగతనాలకు తెగబడుతున్నారు.

రాత్రివేళ గస్తీకి సుస్తి చేసింది

: కాలేషాగారి ఖాదర్ బాషా,సీపీఐ సంతమాగులూరు మండలం కార్యదర్శి ఈ మధ్య కాలంలో మండలం పరిధిలోని కొమ్మాలపాడు, ఏల్చూరు, కుందుర్రు, అడవిపాలెం తదితర ప్రాంతాల్లో వరుసగా దొంగతనాలు చోటు చేసుకున్నాయి. పొలాల్లో విద్యుత్ తీగల నుంచి రాగితీగలు, ఇళ్లలో బంగారం, నగదు, విలువైన వస్తువులు చోరీకి గురవుతున్నాయి.ఈ వరుస సంఘటనలపై పోలీసులు స్పందించి,వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. గతంలో రాత్రిపూట పోలీసు సిబ్బందితో గస్తీ ఉండేది. ప్రస్తుతం గ్రామాల్లో, శివారు కాలనీలపై ఆ పరిస్థితి కనిపించడం లేదు.ఇప్పటికైనా పోలీసు అధికారులు చొరవ తీసుకుని గస్తీ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

"సుపరిపాలనలో తొలి అడుగు"

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర – బాపట్ల : అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పట్టణంలోని 8వ వార్డు జమేదార్‌పేటలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి,పెట్టుబడులు,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని,ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు.ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,వార్డు ప్రెసిడెంట్ చింతా యేశోబు,క్లస్టర్ ,యూనిట్,బూత్ ఇన్‌ఛార్జ్,వార్డు కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

విశాలాంధ్ర – బాపట్ల : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల మండలంలో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పేటేరులో యువకుడు అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర – రేపల్లె : మండలంలోని పేటేరు గ్రామ పరిధిలో ఉన్న స్వాప్ సెంటర్ (చెత్త నుండి సంపద సృష్టి కేంద్రం) వద్ద సుమారు 30 ఏళ్ల లోపు యువకుడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.యువకుని గొంతు వద్ద తీవ్ర గాయముతో చనిపోయి ఉన్నట్లు గుర్తించారు. పేటేరు గ్రామ వీఆర్వో నీలా మహేష్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ మల్లిఖార్జునరావు దర్యాప్తు చేస్తున్నారు. యువకుని మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.